ib
idlebrain.com




18 December 2015
Hyderabad

## అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా- అక్కినేని ఇంటర్నేషనల్ అవార్డ్

తోటకూర ప్రసాద్ అధ్యక్షతన అక్కినేని ఫౌండేషన్ అవార్డ్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా అక్కినేని ఇంటర్నేషనల్ అవార్డ్‌ను డిసెంబర్ 20న నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో..

**తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ** "అట్టడుగు స్థాయి నుండి శిఖరాగ్రానికి చేరిన నటులు అక్కినేని నాగేశ్వరరావు. పరిపూర్ణమైన వ్యక్తి. కృషి, పట్టుల, దూరదృష్టి ఉంటే ఉన్నతి స్థితికి ఎదగవచ్చునని నిరూపించిన వ్యక్తి. ఆయన పేరు మీద స్థాపించిన ఈ అవార్డుని నెలకొల్పడం ఆనందంగా ఉంది. ఈ వేడుకను డిసెంబర్ 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్నాం. అలాగే 2016లో ఈ వేడుకను చెన్నైలో నిర్వహించి విశిష్ట వ్యక్తులను అవార్డులను బహుకరిస్తాం" అన్నారు.

**శారదా ఆకునూరి మాట్లాడుతూ** "నాగేశ్వరరావుగారితో తక్కువ పరిచయమున్నా, ఎక్కువ పరిచయం ఉన్నట్లే ఉంటుంది. డిసెంబర్ 20న నిర్వహించనున్న ఈ వేడుకలో సినీ ప్రముఖులను సన్మానిస్తాం" అన్నారు.

**వంశీ రామరాజు మాట్లాడుతూ** "ప్రపంచంలో ఏ నటుడికి జరగని అరుదైన పురస్కారం అమెరికా డల్లాస్‌లో గుర్రపు బండిలో ఊరేగించారు. సత్కారం చేశారు. ఆయన పేరుపై అక్కినేని ఫౌండేష్ అవార్డును స్థాపించారు. గత ఏడాది ఆయన పేరుపై వెండి నాణేన్ని కూడా ముద్రించారు. ఇంతటి గొప్ప అభిమాన సంపద అక్కినేని నాగేశ్వరరావుకే దక్కింది. " అన్నారు.

ఈ కార్యక్రమంలో ధామా భక్తవత్సలం, రవికొండ బోలు తదితరులు పాల్గొన్నారు.